కథ

# ముందు చూపు

''పెళ్లీ...పెళ్లీ...పెళ్లి...ఏమంత ందరొచ్చిందని? నాకిప్పుడే పెళ్లొద్దంటే వినిపించుకోవేం?'' వర్ధనమ్మ మీద య్యిమన్నాడు శివరాం.

''అదేంట్రా! పెళ్ళంటే అలా వ ిడిపడతావ్? నా మాట వినరా! ఉద్యోగ మెప్పుడొస్తుందని ఎదురు చూస్తావ్ ' అనునయంగా అంది.

''అమ్మా! నీకు చెబితే అర్థంకాదు. నువ్వె న్నా చెప్పు. నేచేసుకోను'' కుండ బ్రద్దలు కొట్టినట్టు అ ్నడు శివరాం.

కొడుకునెలా ఒప్పించాలో ఆమెకర్థంకాలేదు ఆవి డకు ఓ కూతురు, కొడుకు. ఇద్దరే సంతానం. పిల్ల ిన్న ప్పుడే తండ్రి పోయాడు. చాలా కష్టపడి ్ళని పెంచింది. ఉన్న ఆస్తి అమ్మి కూతురు పెళ్లి చేసింద ొడు కును బిఇడీదాకా చదివించగలిగింది. ప్రైవేట్ స ్ల్‌లో జాబ్ చేస్తున్నాడు శివరాం. కొడుకు పెళ్లి చేస్తే బాధ తీరి పోతుంది, నిశ్చింతగా ఉండొచ్చని ఆవిడ తాపత్రయ ం.

ఆ సమయంలో వర్ధనమ్మకు తన వియ్యంకుడ ాామ నాథం గుర్తొచ్చాడు. ఆయన వర్ధనమ్మ కూతురుకు మామగారు. మంచి మాట కారి. శివరాంను ఏదోరకంగా ఒప్పించ గలడు. ఆ ఆలోచన రాగానే ఆయనకు కబురంపింది.

రామనాథం రెక్కలు కట్టుకుని వాలాడు. క్షేమ సమాచారాల అనంతరం విషయు ాామ నాథం చెవిన వేసింది వర్ధనమ్మ.

''నాకు తెలిసిన ఓ సంబంధముందమ్మా! అ ్మాయి బంగారంలా వుంటుంది. వీడ్ని నే ఒప్పిస్తాగా? ్వలా నిశ్చింతగా ఉండు'' అంటూ భరోసా ఇచ్చాడు.

శివరాంతో ఆ విషయం ఈ విషయం మాట ుతూ ''ఏమోయ్ అల్లుడూ! నాకు తెలిసిన ఓ సంబంధ ంది. అమ్మాయి కుందనపు బొమ్మలా వుంటుంది. ుతే ఈడూజోడూ సరిపోద్ది. ఆ విషయం మాట్లా ానికే వచ్చాను'' అంటూ మెల్లగా పెళ్ళి విషయం కదిప ు.

''నాకిప్పుడే పెళ్లిమీద ఇంట్రెస్టు లేదు మా ుయ్యా! దేనికైనా టైం రావాలిగా'' ఎటో చూస్తూ అన్నాడు ారాం.

''అదేంటోయ్! ఇంకా మరీ పిల్లాడిలా మ ాడతా వేంటి. ఎవరైనా వింటే నవ్విపోతారు. ముప్ఫై ఏ దాటి పోయాయి. ఏ వయసులో ముచ్చట ఆ వయస ి జర గాలి'' అద్దాలు సవరించుకుంటూ అన్నాడు రా ాధం.

''నా పెళ్లి నా ఇష్టం మామయ్యా. మీరేం ి ్పొద్దు. నాకిష్టమయినప్పుడు చేసుకుంటా'' ఖరా ాడిగా చెప్పాడు మరో మాటకు తావివ్వకుండా.

ఆయనకేం చెయ్యాలో పాలుపోలేదు. వ ్మను పక్కకు పిలిచి ''అబ్బే...లాభంలేదమ్మా. వీడి ుండి పట్టు వీడిదే. చెవికెక్కించుకునేలా లేడు. అన్నట్టు .వీడికి చాలా దగ్గర స్నేహితుడు ఎవడైనా వున్నాడా?''

''లేకేం. మన పక్క వీధిలో ఈశ్వర్ అనే అ ్బాయి న్నాడు. గవర్నమెంటు ఉద్యోగం చేస్తూ పెళ్ళి ుకుని చక్కగా కాపురం చేసుకుంటున్నాడు. చిన్నప ్పటించీ వీళ్ళిద్దరూ కలిసి చదువుకున్నారు'' చెప్పింది వ ్మ.

''ఇంకేం. తోక దొరికింది. ఎలుకెక్కడికి ి ుంది. మనం చెప్పలేని మాటలు స్నేహితుడైతే బాగా చెబుతాడు. ఆ అబ్బాయిని పట్టుకుంటే పనైపోద్ది. ఎలాగూ ఈ రోజు ఆదివారం కదా'' అంటూ ఈశ్వర్ అడ్రస్ అడిగి చెప్పులే సుకుని బయటకు నడిచాడు.

అమ్మ, మామయ్య గుసగుసలాడడం, మామయ్య చెప్పులేసుకుని వేగంగా బయటికి వెళ్ళడం ఓ కంట కనిపె డుతూనే వున్నాడు శివరాం. ఏం మాట్లాడుకున్నారో అర్థం కాలేదు. తన పెళ్ళి చేయడానికి మరేదో ప్రయత్నం జరు గుతోందని అర్థమైంది.

గంట తర్వాత ఎండలో చెమటలు కక్కుకుంటూ తిరి గొచ్చాడు రామనాథం. సుష్టుగా భోజనం చేసి హాయిగా నిద్రపోయాడు. మామయ్య పెళ్ళి ప్రస్తావన మానుకుని గురక తీయడంతో ఊపిరి పీల్చుకున్నాడు శివరాం.

సాయంకాలం శివరాం బయటకు వెళ్ళడానికి ప్రయా ణమవుతుండగా వచ్చాడు ఈశ్వర్.

మిత్రుని ఆప్యాయంగా ఆహ్వానించాడు శివరాం. ఛేర్‌లో కూర్చున్నాడు ఈశ్వర్.

వర్ధనమ్మ కాఫీ కప్పులతో వచ్చింది. ముగ్గురికీ అంద జేసి వంటగదిలోకి వెళ్లిపోయింది. రామనాథం పుస్తకం తిరగేస్తూ దూరంగా కూర్చున్నాడు.

ఈశ్వర్ అవీ ఇవీ మాట్లాడుతూ ''రేయ్ శివా! మీ మామయ్యకు తెలిసిన సంబంధం వుందట. నీ ాార్పి చెప్పి వచ్చాడుట. ఓసారి వెళ్లి చూసొద్దాం'' అన్నాడు.

''ఇప్పుడే నాకు పెళ్లిమీద ఇంట్రెస్టులేదని, చేసుకోనని అమ్మతో, మామయ్యతో చెప్పాను'' అన్నాడు శివరాం దిక్కులు చూస్తూ.

''ఇంత వయసొచ్చింది. వచ్చిన సంబంధాలు తోసేస్తు న్నావు. అందరూ నీ గురించి ఏమనుకుంటారో తెల్సా?''

''ఏమనుకుంటారు?''

''ఉద్యోగం వంకపెట్టి పెళ్ళొద్దు అంటున్నాడు. ఏ లోపం లేకుంటే కనీసం పెళ్లి చూపులకైనా ఎందుకెళ్ళడూ అనుకుంటార్రా! మగాడన్నాక పెళ్లి చేసుకోకున్నా కనీసం పెళ్ళి చూపులకైనా వెళ్తుండాలి. లేకుంటే ఏదో లోపముం దంటారు'' చల్లగా చెప్పాడు ఈశ్వర్.

ఆ మాటకు ఉలిక్కిపడ్డాడు శివరాం. నోట మాట రాలేదు. నోరెండిపోయింది. క్షణం తడబడి ''పెళ్లిచూపుల కైనా వెళ్ళాలంటావా?'' అన్నాడు.

''తప్పదురా. వెళ్లాలి. పెళ్లి చూపులకు రానని నువ్వలా భీష్మించుక్కూర్చుంటే నేనూ అనుమానించాల్సి వస్తుంది'' కూల్‌గా అన్నాడు.

ఆ దెబ్బతో బెంబేలెత్తిపోయి కిమ్మనకుండా తల వాల్చేసాడు శివరాం.

★★★

''కన్నొత్తి చూడరా. అమ్మాయి లక్ష్మీదేవిలా వుంది'' కొడుకుతో అంది వర్ధనమ్మ.

''మన సెలక్షన్ అంటే ఏమనుకున్నావు చెల్లెమ్మా'' పక్కనే వున్న రామనాథం భుజాలెగరేసాడు.

''అమ్మాయి నచ్చింది. మిగతా విషయాలు మాట్లాడు కుందాం'' అన్నాడు రామనాథం.

ఆ మాటలకు శివరాం గుండెల్లో రాయి పడ్డట్టయింది.

''మాట్లాడుకోవడానికేముంది. ముందే చెప్పానుకదా ఓ ఎనిమిది తులాల బంగారం పెడతానని'' అన్నాడు పెళ్లి కూతురు తండ్రి.

''చెప్పారు. కానీ ఉత్తి బంగారం ఏం చేసుకుంటాం. దానికి ఓ పాతికవేలు జత చేయండి'' అన్నాడు రామ నాథం.

''అబ్బాయి పనిచేసేది ప్రైవేట్ స్కూల్లో. ఫ్యూచర్‌లో గవర్నమెంట్ జాబ్ వస్తుందని ఖచ్చితంగా చెప్పలేంగా. బిఇడి సర్టిఫికెట్ చూసి ఆమాత్రమైనా ఒప్పుకున్నా'' అన్నాడాయన.

''అలాగే. పెళ్ళి ఖర్చులకు ఓ పదివేలన్నా జత చేయండి'' అన్నాడు రామనాథం.

తన ప్రమేయం లేకుండా సాగిపోతున్న వ్యవహారం చూసి శివరాం గుండెల్లో గుబులు పుట్టింది.

''ఆలస్యమైతే పెళ్లి కుదిరిపోయేలా వుంది. తర్వాత ఏడ్చి ప్రయోజనమేమిటి? చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లవుతుంది'' అంతరాత్మ హెచ్చరించింది.

ఠక్కున లేచి నిలబడి ''ఏ విషయం ఇంటికెళ్లాక లెటర్ వ్రాస్తాం'' అన్నాడు శివరాం.

వర్ధనమ్మ, రామనాథం ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. శివరాంను అనుసరించక తప్పలేదిద్దరికీ.

''అదేంటల్లుడూ! అలా లేచి వచ్చావ్?'' అన్నాడు నొసలు చిట్లించి చూస్తూ రామనాథం.

''ఇంటర్ డిస్‌కంటిన్యూ చేసిన ఆ అమ్మాయి వద్దు. ఉద్యోగం చేసే అమ్మాయిని చూడు చేసుకుంటా'' అన్నాడు శివరాం.

తర్వాత రెండు మూడు సంబంధాలొస్తే వాళ్ళకీ ఉద్యోగం లేదని కొట్టేశాడు.

''ఇదేం చోద్యం. పెళ్లి చేయమని ఈ కాలం పిల్లలు పోట్లాడుతూ అలిగి అటకెక్కుతుంటే పెళ్ళొద్దంటాడేంటి? ఇదేం పోయేకాలం?'' గొణుక్కున్నాడు రామనాథం.

వర్ధనమ్మ కొడుకు పెళ్ళిమీద ఆశ వదలుకుంది.

''వీడీ జన్మకింతే!'' అని నిట్టూర్చాడు ఈశ్వర్.

★★★

వేసవి సెలవుల్లో ఫ్యామిలీతో అత్తగారి ఊరెళ్లాడు ఈశ్వర్. ఊహించని విధంగా శివరాం నుండి వెడ్డింగ్‌కార్డు, పెళ్లికి రావలసిందిగా లెటర్ ఈశ్వర్ అత్తగారి అడ్రస్‌కు అందాయి.

నాకు పెళ్ళొద్దు. నాకు పెళ్ళొద్దనేవాడు. ఉన్నట్టు ఏకంగా పెళ్ళి కార్డు పంపేసరికి షాక్ తిన్నాడు ఈశ్వర్. కాలం నిశ్చేష్టుడయ్యాడు.

''ఏం జరిగుంటుంది? ఎవరైనా మంత్రం వేశార అనుకుంటూ ప్రయాణానికి సిద్ధపడ్డాడు.

''అదేంటల్లుడూ! ఎంత స్నేహితుడి పెళ్ళం మాత్రం వారం ముందుగా వెళ్లి ఏం చేస్తావు? రాక వచ్చారు. పెళ్లిరోజు వెళ్దువులే'' అంటూ అత్తామామ ఆ పడ్డారు.


భార్యామణి కూడా వారితో వంత పాటడంతో ఆ తప్పలేదు.

వారంరోజులు యమ టెన్షన్ అనుభవించాడు.

ఎట్టకేలకు ప్రయాణమై ఊరు చేరుకు న్నాడు. పరుగున లగేజ్ ఇంట్లో పడేసి శివరాం ఇంటికెళ్లాడు.

పచ్చని తోరణాలతో, బంధుమిత్రు లతో పెళ్లిపందిరి కళకళ లాడుతోంది. ఉరుకు లుపరుగులతో, పలక రింపులతో, కబుర్లతో కోలాహలంగా వుంది.

ఈశ్వర్



కంట పడగానే ఆప్యాయంగా పలకరించాడు శివరాం. కూర్చోమని పందిరి కింద ఛెయిర్ చూపించి టీ తెప్పించాడు.

''అమ్మాయి చాలా అందంగా వుంటుంది బ్యాంక్‌లో ఉద్యోగం'' అంటూ చెప్పబోతున్న శివ ఎవరో పిలవడంతో ''మళ్ళీ వస్తా'' అంటూ పరుగ వెళ్లాడు.

శివరాం అలా వెళ్ళగానే ''ఇదేం చోద్యమమ నిక్షేపం లాంటి కుర్రాడు. ఎవరూ దొరకనట్లు పోయి పో అవిటిపిల్లను పైసా కట్నం లేకుండా చేసుకుంటున్నా ఏం కాలమో?'' అనే మాటలు పెళ్లి సందడిని వీక్షిస్తు ఈశ్వర్ చెవుల్లో పడ్డాయి.

ఉలిక్కిపడ్డాడు ఈశ్వర్.

డిగ్రీ చదివే రోజులు గుర్తొచ్చాయి.

''పెళ్లంటూ చేసుకుంటే మాధురీ, ఐశ్వర్యారా లాంటి అమ్మాయిని చేసుకోవాల్రా. ఆ అందం, అవయ సౌష్టవం చూడగానే కళ్ళు జిగేల్‌మనాలి'' అనేవా శివరాం.

అలాంటి వాడు అవిటిపిల్లనెలా చేసుకుంటున్నా బుర్ర బద్దలు కొట్టుకున్నా అర్థం కావడంలేదు. ఆలో నలు మెదడును దొలిచేస్తున్నాయి. పెళ్లికి వాడు సిద్ధ డడం ఓ వింతనుకుంటే...ఇది మరో వింత.

శివరాంతో మాట్లాడుదామనుకుంటే వీలుకాలేదు. జనం మధ్య బిజీగా వున్నాడు.

పెళ్లి కూతురును చేయి పట్టుకుని పీటల మీదకు తీసుకొచ్చారు. నడక చూడగానే తాను విన్నది నిజమని అర్థమయింది.

బాజాభజం త్రీల మధ్య ఆ

అమ్మాయి మెడలో తాళి కట్టాడు. భోజనాలయ్యాయి.

అంతా వెళ్లిపోయారు. సందడి సద్దుమణిగింది.

సాయంకాలం ఒక్కడూ దొరికాడు శివరాం.

''నీతో మాట్లాడాలిరా. అలా దేవాలయం దగ్గరకెళ్దాం రా'' అన్నాడు ఈశ్వర్.

నాలుగిళ్ల అవతలవున్న దేవాలయం చేరారు.

పిల్లగాలి తెమ్మెరలు, మెల్లగా కదిలే చెట్లు, వాతావ రణం ప్రశాంతంగా వుంది. అరుగుపై కూర్చున్నారు.

''ఏదో మాట్లాడాలన్నావ్?'' అడిగాడు శివరాం పెద వుల మీద నవ్వు పులుముకుని.

''పెళ్లంటే వద్దంటూ వచ్చిన సంబంధాలు వదులుకు న్నావు. కాలేజీ రోజుల్లో సినిమా హీరోయిన్‌లాంటి అమ్మా యిని చేసుకుంటాననేవాడివి. అలాంటిది...''

''ఆగాగు. అర్థమయింది. నువ్వీ సందేహంతోనే ఇక్క డికి తీసుకొచ్చావని ముందే ఊహించాను'' అన్నాడు నవ్వుతూ శివరాం.

''టెన్షన్‌తో చంపక విషయమేంటో చెప్పు'' అడిగాడు

ఈశ్వర్

''ఏముందిరా. నాదా ప్రయివేట్ ఉద్యోగం. జీతం అంతంత మాత్రమే. అమ్మకూ, నాకూ బొటాబొటిగా సరి పోతుంది. వెనకాల ఆస్తి ఏమీ లేదు. పెళ్లి చేసుకోవడం గొప్పకాదు. సంవత్సరం తిరిగేసరికి పిల్లలు పుట్టుకొస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వాళ్లిచ్చే అంతో ఇంతో కట్నం ఏ మూలకు వస్తుంది? పెళ్లి చేసుకున్న తరువాత ఆ అమ్మాయి అన్ని కోర్కెలూ తీర్చుతూ పోషించడం గొప్ప. అందుకు తగిన స్థోమత నాకు లేదు. అలాంటప్పుడు వివాహం చేసుకుంటే ఆ అమ్మాయికి అన్యాయం చేసినట్లే కదా. ఇదంతా చెబితే పెళ్లాంను సాకలేక భయపడి పోతున్నాడు చచ్చువెధవని నవ్విపోతారని భయం. అందుకే ఇన్నాళ్ళూ పెళ్ళి వద్దని తటపటాయిస్తూ వచ్చాను'' చెప్పడం ఆపాడు శివరాం.

''ఉద్యోగముంది కదా, జీవితాంతం భార్య జీతం మీద బ్రతకవచ్చని అవిటిపిల్లను చేసుకున్నావన్నమాట!''

''అలాగని ఎందుకనుకుంటావు? ఉద్యోగముండి, నిక్షేపంలా వున్న అమ్మాయిని నాకెవరూ ఇవ్వరు. ఉద్యోగం, అందం వున్నా అవిటిదని, కట్నమిచ్చుకోలేదని ఆ అమ్మాయిని ఎవరూ వివాహమాడరు. ఆమెకు వ్యసనా లులేని ప్రేమించే అందమైన భర్త కావాలి. నాకు ఉద్యోగ మున్న భార్య కావాలి. ఆమెకు ఉద్యోగముంది. నాకు అందం, ఆమెను ప్రేమించే హృదయముంది. ఇద్దరి సమ స్యకూ పరిష్కారం ఇదే.

ఈ కాంపిటీషన్‌లో ఫ్యూచర్‌లో నాకు ఉద్యోగమొస్తే సంతోషం. రాకుంటే నా గొర్రె తోక జీతం, ఆమె జీతం కలు పుకుని జీవితాంతం హాయిగా గడిపేస్తాము. ఇదంతా ముందు చూపురా. పోషించే స్థోమత లేనప్పుడు ఇదే బెటర్'' చెప్పుకుపోతున్నాడు శివరాం.

మిత్రుడి ముందు చూపుకి, సమస్యా పరిష్కారానికి మరో కొత్త ప్రపంచాన్ని వీక్షిస్తున్నట్లు నోరు తెరుచుకుని వింటూండిపోయాడు ఈశ్వర్.

★

**డి.కె.చదువులబాబు**